తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**

Epaper : WWW.tharangalu.comEpa

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
4- జనవరి 2026
సంపుటి 100
సంచిక 57
వెల రూ. 500

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





**కుల్ల పావని - యాకాంతం వెంకట్రావు పల్లె**

**గ్రామ సర్పంచ్ వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు**

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
4- జనవరి 2026
సంపుటి 100
సంచిక 57
వెల రూ. 500

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# పెట్రేగిన అమెరికన్ సైన్యం




- రాజధాని కరాకస్‌తోపాటు
- మరో ఆరుచోట్ల బాంబుల వర్షం
- బందీలుగా దేశాధ్యక్షుడు మదురో, సిలియా దంపతులు
- రహస్య స్థావరానికి తరలింపు
- దాడులతో భయకంపితులైన వెనిజులా ప్రజలు
- ఇది అమెరికా దురాక్రమణ: వైస్ ప్రెసిడెంట్ డెల్సీ
- దాడి మా పనే: అమెరికా అధ్యక్షుడు ట్రంప్



2లో..

# ఒక్క చుక్క పోనివ్వం

- సాగునీటి శాఖను సర్వ నాశనం చేసిందే బీఆర్ఎస్
- 'పాలమూరు-రంగారెడ్డి'పై దగా చేశారు
- ప్రాజెక్టు మార్చడమే చారిత్రక తప్పిదం
- ' కేవలం రూ. 7,469 కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి
- కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులను ప్రాధాన్యతతో మూడేళ్లలో పూర్తిచేస్తాం
- నల్లమల సాగర్‌కు సీడబ్ల్యూసీ అనుమతుల్లేవు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్,జనవరి 3 తరంగాలు: : రాష్ట్ర సాగునీటి శాఖను బీఆర్ఎస్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని, ఎక్కడా ప్రాజెక్టు మొదలు పెట్టలేదని, కట్టిన ఒక్క ప్రాజెక్టు కూలిపోయిందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము వచ్చాకనే 7 వేల కోట్లు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఖర్చు చేశామని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం, దగా చేసిందని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు వివరాలు 4లో..


## చచ్చినా.. బతికినా..
# తెలంగాణ కోసమే

- ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ సభకు ఎందుకు రావడం లేదు?
- వస్తే ఎవరి తోలు ఎవరు తీస్తారో ప్రజలు చెప్పేవారు
- బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజలకు మరణ శాసనం రాశారు
- 'పాలమూరు'కు కేసీఆర్‌కు ఇసుమంతైనా సంబంధం లేదు
- కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టును మార్చారు.. కమీషన్లు పంచుకున్నారు
- కుర్చీలో ఉన్నంత కాలం తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలగనీయను
- అసెంబ్లీలో కృష్ణా జలాలపై స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 3 తరంగాలు: ఈ రాష్ట్రం కోసమే ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధమైన కేసీఆర్.. తెలంగాణకు వరప్రదాయిని అయిన కృష్ణా జలాలను ఏపీకి ఎలా తాకట్టు పెట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సాగునీటి అంశంలో మేం తెలంగాణ హక్కుల కోసం కొట్లాడుతుంటే.. ఏపీకి తాకట్టు పెట్టారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నదీ జలాలపై చదివినట్టు చదివితే నాలు గుసార్లు ఐఏఎస్ అయ్యేవారు అని, అంబేద్కర్ యూనివర్సిటీకి రికమెండ్ చేసి వారికి డాక్టరేట్ ఇప్పించాల్సిందేనని చెప్పారు.కేసీఆర్‌కు గతంలో యజమాని అయిన చంద్రబాబు ముందు మాట్లాడ టానికి భయం అయి ఉంటే జగన్‌మోహన్‌రెడ్డి సీఎం తర్వాత అయినా సమస్య పరిష్కారం చూపాల్సిందన్నారు. శనివారం అసెంబ్లీలో కృష్ణా జలాలపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వలసల వివరాలు 4లో..

## కొండగట్టు అంజన్న దయతోనే
# నాకు పునర్జన్మ



**రాజకీయ జీవితంలో పోరాట పటిమ, చైతన్యం, తెగింపు..**

- అన్నీ ఇక్కడి నుంచే వచ్చాయి
- కొండగట్టు అంజన్న దయతోనే నాకు పునర్జన్మ..
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్
- కొండగట్టులో దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయానికి టీటీడీ నిధులు
- శంకుస్థాపన చేసిన పవన్‌కళ్యాణ్

కరీంనగర్/మాల్యాల, జనవరి 3 తరంగాలు: రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వెల్లడించారు. శనివారం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకున్నారు. మొదట హెలికాప్టర్ ద్వారా జేఎన్టీయూకు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ ఘనంగా స్వాగతం పలికారు.ఆ తర్వాత టీటీడీ సహకారంతో రూ.35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయానికి పవన్‌కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చిందని, ఈ ప్రాం త ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించిందని చెప్పారు. అంజన్న సన్నిధే తనను కాపాడిందని పేర్కొన్నారు. కష్టకాలాల్లో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని అన్నా రు.ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని అన్నారు. గతంలో ఆల య అధికా రులు తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే అభివృద్ధి పనులకు మాట ఇచ్చినట్లు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి దయతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టడం హర్షనీయం అన్నారు.కొండగట్టు గిరి ప్రదక్షణకు మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తానే స్వయంగా కర సేవకుడిని అవుతానని మాట వివరాలు 4లో..

## భోగాపురం విమానాశ్రయం.
# ట్రయల్ రన్‌కు సిద్ధం



విజయనగరం జనవరి 3 తరంగాలు: భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గేమ్ ఛేంజర్‌గా మారబోతోంది. ఉత్తరాంధ్ర వాసుల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ట్రయల్ రన్‌గా జనవరి 4న తొలి వాణిజ్య విమానం దిగనుంది. దిల్లీ నుంచి బయలుదేరే ఎయిర్ ఇండియా విమానం ఉదయం 11 గంటలకు కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ఇతర విమానయాన శాఖ అధికారులతో రానుంది. ఈ చివరి ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత... ఈ ఏడాది మేలో ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్న ఇతర విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనుంది. భోగాపురం విమానా శ్రయం అందుబాటులోకి వస్తే.. విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారనుంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ వివరాలు 4లో..

## పారదర్శక విధానాల వల్లే
# పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానం



అమరావతి,జనవరి 3 తరంగాలు: ఆంధ్రప్రదేశ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో పెట్టుబడుల ఆకర్షణలో 25.3 శాతంతో దేశంలో అగ్రస్థానంలో నిలవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇది ఎంతో శుభవార్త అని, కొత్త సంవత్సరాన్ని మరింత ఉత్సాహంగా వివరాలు4లో..

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
4- జనవరి 2026
సంపుటి 100
సంచిక 57
వెల రూ. 500

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# ఒక్క చుక్క పోనివ్వం

మొదటి పేజి తరువాయి

విషయంలో బీఆర్ఎస్ చారిత్రక తప్పిదం చేసిందన్నారు.జూరాల తెలంగాణ ప్రాంతంలో ఉంద ని, అక్కడ ప్రాజెక్టును చేపడితే 32 వేల కోట్లతో ఎప్పుడో ప్రాజెక్టు పూర్తయ్యేదని, కానీ దాన్ని శ్రీశైలం వద్దకు మార్చడంతో న్యాయపరమైన చిక్కులు వస్తున్నాయని తెలిపారు. ప్రాజెక్టు నిర్మించే ప్రాంతం మార్చడం ద్వారా ఖర్చు రెండింతలు, మూడింతలు పెరగడమే తప్ప ప్రయోజనమేమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చినప్పుడు 40 వేల కోట్లు పెండింగ్ పెట్టి వెళ్లారని, అందులో 10,900 కోట్లు పెండింగ్ పెట్టి పోయిన ఘనత గత ప్రభుత్వానిదన్నారు.పీఆర్ఎల్ఐసీ పేరిట తీవ్ర ఆర్థిక భారం వేసి కూడా నీళ్లిచ్చింది లేదన్నారు. కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి మూడేళ్లలో పూర్తి చేస్తామని ప్రకటించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పబ్లిక్ హియరింగ్‌ను ఎండలు ఎక్కువగా ఉన్నాయని కేసీఆర్ పోస్టుపోన్ చేశారని గుర్తు చేశారు. శనివారం అసెంబ్లీలో కృష్ణా నదీ జలాలపై స్వల్పకాలిక చర్చలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రాజెక్టు పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా జాప్యంచేసి ఉమ్మడి మహబూ బ్‌నగర్ రైతాంగానికి తీరని నష్టం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కానీ హరీష్‌రావు మాత్రం 90 టీఎంసీల కోసం బీఆర్ఎస్ కొట్లాడిదంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2022లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారమే మేము కూడా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. 90 టీఎంసీల్లో కనీసం ప్రస్తుతం మైనర్ ఇరిగేషన్ సేవింగ్‌కు సంబంధించిన 45 టీఎంసీలైనా ఇవ్వాలని లేఖ రాస్తే దానిని బీఆర్ఎస్ నాయకులు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అనుమతులను సాధించి 90 టీఎంసీలతో మూడేళ్లలో పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రతి ప్రాజెక్టు డీపీఆర్ వాపస్ రావడం సహజమని, వాళ్ల హయాంలోనూ రెండు వాపస్ వచ్చిందన్నారు. మైనర్ ఇరిగేషన్ డేటా అడిగితే ఆ వివరాలు కూడా ఇచ్చామని, బీఆర్ఎస్ చేసిన తప్పులను సరిచేస్తున్నామని స్పష్టం చేశారు. కానీ బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారు చేసిన పాపాలు మా నెత్తి మీద మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో ఒక పంపు ఆన్ చేసి 3-4 గంటల నడిపించి ఆపేశారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణలో జాప్యం చేయడంతోనే ఖ ర్చు రూ. 84 వేల కోట్లకు పెరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుపై వారు 26,262 కోట్లు ఖర్చు చేయగా అది మొత్తం అంచనాలో 32 శాత మే అని, అయినా ఇంకా 39 వేల ఎకరాల భూసేకరణ పెండింగ్‌లో ఉందని స్పష్టం చేశారు.2015లో శంకుస్థాపన చేసినప్పుడు మూడేళ్ల ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారని, కానీ ఇప్పటికీ కేవలం 30 శాతం పనులు మాత్రమే పూర్తి అయ్యాయని తెలిపారు. కేసీఆర్ కుర్చీ వేసుకుని ప్రాజెక్టు కట్టిస్తానని చెప్పారని, కానీ కుర్చీ ఎటు పోయిందో, ఆయన ఎటు పోయారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయే మూడేళ్లలో అన్ని ప్రాజెక్టులు పూర్తి..గత ప్రభుత్వం దిగిపోయే వరకు కూడా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి (పీఆర్ఎల్ఐఎస్)కు హైడ్రాలజీ క్లియరె న్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్, ఇరిగేషన్ ప్లానింగ్ క్లియరెన్స్, ఇంటర్ స్టేట్ క్లియరెన్స్ లేదని వెల్లడించారు. 90 టీఎంసీల్లో 45 టీఎంసీలు గోదావరి.తెలంగాణ ప్రజలందరిని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయని కృష్ణా నదీ జల ద్రోహులు బీఆర్ఎస్ గత పన్నెండేండ్లలో ఎప్పుడూ లేని విధంగా కృష్ణ జలాల నుంచి 286 టీఎంసీలను 2024-25 సంవత్సరంలో తెలంగాణ రైతాంగం వినియోగించినట్టు గణాంకాలు చెబుతున్నాయని వెల్లడించారు. 2004-14 వరకు కృష్ణా జలాల నుంచి ఏపీ 730 టీఎంసీలు అక్రమంగా తరలించుకుపోగా, 2014-24 వరకు 1190 టీఎంసీలు తరలించిందని, దీని ఆధారంగా గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏవిధంగా వ్యవహరించిందో అర్థమవుతుందన్నారు. గోదావరి బేసిన్‌లో రూ. 1.25 లక్షల కోట్లు, కృష్ణా బేసిన్‌లో రూ. 41 వేల కోట్లు.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులకు రూ. 1.25 లక్షల కోట్లు ఖర్చు చేస్తే, కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు మాత్రం కేవలం రూ. 41 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని వెల్లడించారు. దీంతోపాటు కాళేశ్వరం వద్ద రోజుకు లిఫ్ట్ చేసే సామర్థ్యాన్ని 2 టీఎంసీల 3 టీఎంసీలకు పెంచారని, పాలమూరు రంగారెడ్డి వద్ద 1.5 టీఎంసీ నుంచి 1 టీఎంసీకి తగ్గించి కుట్ర చేశారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కాంట్రాక్టర్ల కోసం పెంచిన రూ. 27 వేల కోట్లను పాలమూరుపై ఖర్చు పెడితే ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో నీరు పుష్కలంగా పారేవని స్పష్టం చేశారు.తెలంగాణ, ఏపీ మధ్య నెలకొన్న కృష్ణా జలాల వివాదాలపై బ్రిజేషకుమార్ ట్రిబ్యులన్ ఏడాది లోపు తీర్పు ఇచ్చే అవకాశం ఉందన్నారు. కృష్ణా నదీ జలాల్లో 73 శాతం తెలంగాణకే కేటాయించాలని మేము సమర్థవంతంగా వాదిస్తున్నామని స్పష్టం చేశారు. వాళ్ల హయాంలోనే 299 టీఎంసీలకే ఒప్పకుని ఇప్పుడు చేయలేదని అంటున్నారని.. అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేయడంలో బీఆర్ఎస్ నాయకులు గోబెల్స్‌ను మించి పోయారని ఎద్దేవా చేశారు.వారి హయాంలో ప్రాజెక్టులు పూర్తి కాక జూరాల నుంచి మనకు కేటాయించిన నీటి వాటా ఏ ఒక్క సంవత్సరం కూడా వినియోగించుకోలేదని వెల్లడించారు. కనీసం కృష్ణా జలాల్లో నుంచి రాష్ట్రాల వినియోగం లెక్కించే టెలిమెట్రీ వ్యవస్థను కూడా గత ప్రభుత్వం పెట్టకుండా తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ఆనాడు ఏపీకి మేలు చేసే విధంగా జగన్‌మోహన్‌రెడ్డితో ప్రజా భవన్ వేదికగా కేసీఆర్ సమావేశాలు నిర్వహించారని ఆరోపించారు.గోదావరి జలాలను తీసుకెళ్లి రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటించారని, కానీ తెలంగాణ జలాల నుంచి ఒక్క చుక్క నీటిని కూడా ఎవరికి వెళ్లకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కృషి వల్లనే రాయలసీమ లిఫ్ట్ పనులు ఆపగలిగామని తెలిపారు. ఆనాడు కృష్ణా జలాలను ఏపీ అక్రమంగా దోచుకుపోతుంటే బీఆర్ఎస్ నోరు మెదుపలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే 763 టీఎంసీలు తెలంగాణకు ఇవ్వాలని గట్టిగా, బలంగా వాదనలు వినిపిస్తున్నామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# పెట్రేగిన అమెరికన్ సైన్యం

కరాకస్, జనవరి ః: లాటిన్ అమెరికా దేశమైన వెనిజులాపై అమెరికా మెరుపుదాడులు చేయించింది. శనివారం తెల్లవారుజా మున (భారత కాలమానం ప్రకారం అర్ధరా త్రి ష్ర గంటలకు) అమెరికా సైన్యం వెనిజులా రాజధాని కరాకస్‌పై భీకరమైన వైమానిక దాడులకు దిగింది. ఈ క్రమంలోనే ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురోతోపాటు ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అమెరికన్ ప్రత్యేక దళాలు (డెల్టా ఫోర్స్) బంధించాయి. అనంతరం వారిని ప్రత్యేక విమానంలో ఓ రహస్య స్థావరానికి తరలించాయి. ఈ పరిణామాలతో వెనిజులాలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.అమెరికా సైన్యం తెల్లవారుజామున కరాకస్ నగరంతోపాటు మిరాండా, అరాగ్వా, లా గ్వైరా వంటి ఏడుచోట్ల వైమానిక దాడులు చేసింది. వెనిజులా సైనిక స్థావరాలైన ఫోర్ట్ టీయునా, లా కారో టా ఎయిర్ బేస్‌ను టార్గెట్ చేసి అమెరికన్ సైన్యం ఈ దాడులకు పాల్పడింది. నగరంపై అమెరికన్ యుద్ధ విమానాలు తక్కువ ఎత్తు లో వెళ్తూ బాంబుల వర్షం కురిపించాయి. దాడుల ధాటికి నగరంలో విద్యుత్ సరఫరా అర్ధంతరంగా నిలిచిపోయింది.దీంతో ప్రజ లు భయాందోళనలకు గురై వీధుల్లోకి పరుగులు తీశారు. ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితిలో జనం బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ప్రాణాలు అరచేతిలో పట్టుకుని, కంటి మీద కునుకు లేకుండా ఉన్నారు. దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ నిర్ధారించారు. తన 'ట్రూత్ సోషల్' వేదికగా అధికారికంగా ధ్రువీకరించారు. అమెరికా తీరుపై విమర్శల వెల్లువమదురోపై ఉన్న నార్కో -టెర్రరిజం ఆరోపణలు, డ్రగ్స్ స్మగ్లింగ్ కారణాల రీత్యా ఈ చర్య తీసుకున్నట్లు అమెరికన్ యంత్రాంగం ప్రకటించించింది. మరోవైపు ఈ దాడులను వెనిజులా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అమెరికా తమ దేశంలోని చమురు నిక్షేపాలను హస్తగతం చేసుకునేందుకే దాడులకు పాల్పడుతోందని వెనిజులా రక్షణశాఖ ఆరోపించింది. యుద్ధప్రాతిపదికన ఐక్యరాజ్యస మితి భద్రతా మండలి అత్యవసరంగా సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.దాడు లపై అంతర్జాతీయంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రష్యా, చైనా వంటి దేశాలు అమెరికన్ సైన్యం దాడులను తీవ్రం గా తప్పుబట్టాయి. ఈ దాడులు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని రష్యన్ విదేశాంగ శాఖ విమర్శించింది. ఇతర లాటిన్ అమెరికన్ దేశాలైన కొలంబియా, పెరూ, చిలీ వంటి దేశాలు స్పందించాయి. అమెరికా దాడులు సరికావని తేల్చి చెప్పాయి.క్యూబా కూడా అమెరికా సైనిక చర్యపై విమర్శలు గుప్పించింది. అమెరికా తక్షణం దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేసింది. మరోవైపు మదురోతోపాటు ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అమెరికా ఎక్కడికి తరలించింది? వెనిజులాలో తదుపరి పాలన ఎలా ఉండబోతోం దన్నది ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. మదురో అరెస్టుతో లాటిన్ అమెరికాలో ఎలాంటి రాజకీయ సంక్షోభం వస్తుందో.. ఏ మలుపు తిరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.1989 తర్వాతే ఇదే తొలిసారి1989లో పనామా పాలకుడు మాన్యుయెల్ నోరియెగాను బంధించిన తర్వాత, ఒక దేశాధినేతను అమెరికా దళాలు నేరు గా అదుపులోకి తీసుకోవడం ఇదే మొదటిసారి. అమెరికా దాడులు, దేశాధ్యక్షుని అపహరణతో అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ పరిణామం లాటిన్ అమెరికన్ దేశాలతోపాటు కరేబియన్ దేశాలకు పెను ముప్పుగా పరిణ మించే అవకాశం ఉందని ప్రజాస్వామికవాదులు అభిప్రాయపడుతున్నారు.కరాకస్‌పై వైమానిక దాడుల నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురో రాజకీయ గురువు హ్యూగో చావెజ్ ప్రస్తావన మరోసారి తెరమీదకు వచ్చింది. గతంలో అమెరికా, వెని జులా మధ్య సంబంధాలు దృఢంగానే ఉండేవి. 1999లో హ్యూగో చావెజ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయా యి. సోష లిస్టు భావజాలం ఉన్న చావెజ్, అమెరికా వ్యతిరేక విధానాలను అనుసరించడం మొదలుపెట్టారు.చావెజ్ తీసుకొచ్చిన సంస్కరణల వల్ల వెనిజులాలోని సంపన్న వర్గా లు, చమురు సంస్థల ప్రతినిధులు తీవ్ర అసంతృప్తికి గురయ్యా రు. ఇదే సమయం లో చావెజ్‌ను గద్దె దించేందుకు 2002లో అమెరికా మద్దతుతో ఒక తిరుగుబాటు ప్రయత్నం జరిగిం ది. సైనిక అధికారులు చావెజ్‌ను అరెస్టు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో చావె జ్ దేశాధ్య పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.తర్వాత తాత్కాలిక దేశాధ్యక్షుడిగా వ్యాపారవేత్త పెడ్రో కార్మోనా పీఠాన్ని కైవం చేసుకు న్నాడు. నాడు చావెజ్‌కు మద్దతు వేలాది మంది ప్రజలు రోడ్ల మీదకు వచ్చి తిరుగుబాటుదారులను ఎదిరించారు. ప్ర జాందోళనకు భయపడిపోయిన కుట్రదారులు తోకముడిచారు. ఏప్రిల్ 13న చావె జ్ తిరిగి అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించారు. నాటి తిరుగుబాటుతో తమకేమీ సంబం ధం లేదని నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ బుకాయించినప్పటికీ, ఆ తర్వాత వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అమెరికన్ ప్రభుత్వమే తిరుగుబాటుదారులతో రహ స్య చర్చలు జరిపి, కుట్రకు పాల్పడినట్లు వెనిజులా నిఘా వర్గాలు తేల్చాయి.వైమానిక దాడులు మా దేశంపై దురాక్రమణే!అమెరికా మా దేశ సార్వభౌమాధికా రంపై దాడి చేస్తోంది. అమెరికా కావాలనే మా దేశంపై దురాక్రమణకు పాల్పడుతోంది. ప్రస్తుతం మా దేశాధ్యక్షుడు మదురో ఎక్కడున్నారో మాకు తెలియడం లేదు. ఆయన ప్రాణాలకు ము ప్పు ఉంది. పరిస్థితులు చేతిలోకి వచ్చే వరకు వెనిజులాలో జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తున్నాం. దేశవ్యాప్తంగా సైన్యాన్ని మోహరింపజేస్తున్నాం. అంతర్జాతీయ సమాజం వెంటనే స్పందించా లి. ఐక్యరాజ్య సమితి యుద్ధప్రాతిపదికన అత్య వసర సమావేశం (ఐరాస) నిర్వహించాలి. వెనిజులా వైస్ ప్రెసిడెంట్ డెల్సీ రోడ్రిగ్జ్‌బస్ డ్రైవర్ నుంచి అధ్యక్షుడిగా ప్రస్థానంనికోలస్ మదురో తొలిరోజుల్లో బస్సు డ్రైవర్‌గా మదురో వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ, రాజకీయాల్లో రాణిస్తూ ఒక దేశాధ్యక్షుడిగా ఎదిగారు. 1962లో కారకాస్‌లో జన్మించిన మదురోది బాల్యం, యవ్వ నం సాదాసీదా సాగింది. హ్యూగో చావెజ్ నేతృత్వంలో ని యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ వెనెజువెలా (పీఎస్యూవీ) పార్టీలో చేరిన తర్వాత ఆయన దశ తిరిగింది.చావెజ్ ప్రభుత్వంలో మదు రో 2006 నుంచి 2013 వరకు విదేశాంగ మంత్రిగా పనిచేశారు. లాటిన్ అమెరికా- కరేబియన్ (ఏఎల్బీఏ) కూటమి ఏర్పాటులో కీలక పాత్ర వహించారు. 2012 లో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన 2013లో చావెజ్ మరణంతో తాత్కాలిక అధ్యక్షుడిగా నియమితులయ్యారు. దేశాన్ని దశా బ్దానికిపైగా పాలించిన మ దురో రాజకీయప్రస్థానం ముున్ముందు ఎలాంటి కుదు పులకు లోనవుతుందోననే ప్రశ్నలు తాజా గా వెల్లువెత్తాయి.వెనిజులాపై వైమానిక దాడులు వాస్తవమేకరాకస్ నగరంపై అమెరికన్ సైన్యం వైమానిక దాడులు వాస్తవమే. అలాగే మా సైన్యం ఆ దేశాధ్యక్షుడు మదురోతోపాటు ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ని తరలించిన సంగతి నిజమే. మదురో దంపతులను అమెరికన్ చట్టాల ప్రకారం అదుపులోకి తీసుకున్నాం. అమెరికా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, ప్రత్యేక సైనిక దళాల సమన్వయంతో ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఇది అద్భుతమైన విజయం.

## చచ్చినా.. బతికినా..తెలంగాణ కోసమే

మొదటి పేజి తరువాయి

జిల్లా పాల మూరు బిడ్డగా కరువు కష్టాలు, పేదరికం ఎలా ఉంటుందో నాకు పూర్తిగా తెలుసు అన్నారు. తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యా యం జరుగుతుందని, ఇందుకు కాంగ్రెస్ కారణమని కేసీఆర్ విమర్శించారని, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు ఇప్పు డు ఎలా ఉపయోగపడతాయో, ఈ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై తన అనుభవంతో సూచనలు ఇస్తారని అనుకున్నా మని తెలిపారు.అందుకే కృష్ణా జలాలపై ఒకరోజు, గోదావరి జలాలపై ఒకరోజు సభలో చర్చిద్దామని ఆహ్వానించామని స్పష్టం చేశారు. కృష్ణా నదీ జలాలపై చర్చ కావాలని అడిగిన కేసీఆర్ సభ కు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఈ శాసనసభకు ఒక పవిత్రత ఉందని, ఈ సభలో జరిగే చర్చలను, విషయాలను, అందులోని వాస్తవాలను ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో నమ్ముతారని పేర్కొన్నారు. ఎందుకంటే... ఇక్కడ అబ ద్ధానికి ఆస్కారం లేదని, మాటల గారడీలకు స్థానం లేదన్నారు.ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలే తప్ప రాజకీయ ప్రయోజ నాలకు ఇది వేదిక కాబోదని వెల్లడించారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ప్రాతినిధ్యానికి ప్రతిరూపం ఈ సభ అని, ఈ సభలో మాట్లాడే ప్రతిమాట రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉంటుందన్న నమ్మకం ప్రజల్లో ఉంటుందని చెప్పారు. గడిచిన రెం డేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రావడం లేదని, సభకు రావాలని నేను పదే పదే విజ్ఞప్తి చేశానని, 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే ప్రధాన ప్రతిపక్ష నేత సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.సభలోకి రాబోమని, చర్చలో పాల్గొనమని హరీశ్‌రావు మాట్లాడటం చట్టసభలను అవమానించడమే అన్నారు. మీరు సభ పెట్టండి మీ బట్టలు ఊడదీస్తామన్నామని, తోలు తీస్తామని కేసీఆర్ మాట్లాడారని, వారు సభలో చర్చలో పాల్గొని ఉంటే ఎవరి బట్ట లు ఎవరు ఊడదీస్తారు.. ఎవరి తోలు ఎవ రు తీస్తారు అనేది తెలంగాణ ప్రజలకు తెలిసేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ పట్ల మా చిత్తశు ద్ధి ప్రశ్నిస్తే నాలుక కోస్తా.. ఎవరు కూడా 11 శాతం వడ్డీ రేటుకు అప్పులు తీసుకురారని, మేం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి వడ్డీరేటు తగ్గించామని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ఇప్పుడు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణకు పరిశ్రమలు రావాలనే ఉద్దేశం వారికి లేదని, జూరాల నుంచి శ్రీశైలం వద్దకు ప్రాజెక్టును మార్చి లిఫ్టులు, పంపులు పెంచడం ద్వారా కాంట్రాక్టర్లకు వేల కోట్ల ఇచ్చి వాటిని ఇద్దరు పంచుకున్నారని ఆరోపించారు.భాష విజ్ఞానం కాదని, మెస్సీకి ఏం ఇంగ్లిషు రాదని, ఆయనకు ఆట మాత్రమే వస్తుందన్నారు. పాలకునికి కూడా పరిపాలన వస్తే చాలన్నారు. ప్రజలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి ఉందన్నారు. చంద్రబాబుతో కొట్లాడి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపానని వెల్లడించారు. నాకు మొదట ప్రాంతం, తర్వాత పార్టీ ఆ తర్వాతనే ఏ నాయకుడైనా అని స్పష్టంచేశారు. ఇంతటి అవకాశం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు సాగునీటి విషయంలో ద్రోహం చేస్తానా అని ప్రశ్నించారు. తెలంగాణ నీళ్ల విషయంలో, అభివృద్ధి విషయంలో మేమంతా ఏకాభిప్రాయంతో పనిచేస్తామని, తెలంగాణ రావాల్సిన నీటి హక్కుల కోసం పోరాడుతామని స్పష్టం చేశారు.చచ్చినా తెలంగాణ కోసం చస్తాం.. బతికినా తెలంగాణ కోసం బతుకుతాం.. ప్రాణమున్నంత వరకు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తామని ప్రకటించారు. తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధిని ఎవరైనా ప్రశ్నిస్తే నాలుక కోస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలకు మేలు చేయాలన్నదే నా ఆలోచన అని, దేవుడి మీద ఆన నేను ఈ కుర్చీలో ఉన్నంత కాలం తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలగనీయనని రేవంత్‌రెడ్డి వెల్లడించారు.మరణ శాసనం రాశారు.. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే అప్పటి ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో వీలైనన్ని సాగునీటి ప్రాజెక్టులు మంజూరు చేసిందని, 2005 నుంచి 2014 నాటికే కృష్ణా బేసిన్‌లో ఎస్-ఎల్బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, డిండి, మక్తల్ నారాయణపేట కొడంగల్, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు చేపట్టిందని గుర్తు చేశారు. 2014లో అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ఈ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాల్సిందిపోయి అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు.490 టీఎంసీలు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు కేటాయిస్తే.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్, హరీశ్‌రావు బాధ్యతలు చేపట్టాక తెలంగాణ ప్రజలకు మరణ శాసనం రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015 జూన్‌లో జరిగిన కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో 299 టీఎంసీలకు అంగీకరించారని, ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీలల్లో తెలంగాణకు 490 టీఎంసీలు అడగాల్సిందిపోయి 299 టీఎంసీలకు ఒప్పుకుని సంతకం పెట్టారని మండిపడ్డారు.21-09-2016న జరిగిన అపెక్స్ మీటింగ్ లోనూ మనకు 299 టీఎంసీలు చాలు అని కేసీఆర్ తాత్కాలిక నీటి వాటాలకు ఒప్పుకొని వచ్చారని, 06-10-2020లో జరిగిన రెండో అపెక్స్ మీటింగ్ లోనూ ఈ కేటాయింపులే కొనసాగించాలని శాశ్వతంగా ఒప్పుకొని వచ్చారని గుర్తు చేశారు. 'పాలమూరు'కు కేసీఆర్‌కు ఇసుమంతైనా సంబంధం లేదుకృష్ణా జలాలపై బహిరంగ సభలు కాదు.. సభలోనే చర్చించాలని మేం కేసీఆర్, హరీశ్‌రావును ఆహ్వానించామని, పదేళ్లు కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోయేందుకు సహకరించి తెలంగాణకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. వివరాలతో సభలో చర్చిద్దామంటే సభకు రాకుండా వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు కేసీఆర్‌కు ఈసమంతైనా సంబంధం లేదని, ఈ ప్రాజెక్టు కట్టాలని మొట్ట మొదట 2009లో ఆనాటి ఎంపీ విఠల్ రావు వైఎస్ రాజశేఖరరెడ్డికి లేఖ రాశారని, చరిత్రలో పాలమూరు రంగారెడ్డికి ఎలా పునాదులు పడ్డాయో తెలంగాణ సమాజానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారునాయకులు కొట్లాడి పాలమూరు రంగారెడ్డిని సాధించుకున్నారని, ఆ సమయంలో మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్న కేసీఆర్ పాలమూరు ఎత్తిపోతల ఇవ్వాలని అడగలేదని చెప్పారు. ఏ నైతిక హక్కుతో కేసీఆర్ ఇవాళ మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. జూరాల నుంచి రోజుకు 2 టీఎంసీల చొప్పున 70 టీఎంసీల వరద జలాలను మళ్లించి సాగునీటిని అందించేందుకు పాలమూరు 70 టీఎంసీల వరద జలాలతో పాలమూరు ప్రాజెక్టు సర్వేతో పాటు డీపీఆర్ తయారు చేయాలని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా వాళ్లకు ఈ జీవో ద్వారా బాధ్యతలు అప్పగించిందని గుర్తుచేశారు.

## పారదర్శక విధానాల వల్లే పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానం

మొదటి పేజి తరువాయి

ప్రారంభించేందుకు దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం దూరదృష్టితో చేపట్టిన విధాన సంస్కరణలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి ప్రాధాన్యమివ్వడం, పరిశ్రమలు స్థాపించిన వారికి పెట్టుబడి రాయితీ అందించేందుకు ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేయడం వంటి పారదర్శక విధానాల వల్లే ఇది సాధ్యపడిందని అభిప్రాయపడ్డారు. 'ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న పెట్టుబడిదారులకు, మా దార్శనికతపై వారు ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారుల కృషిని మన స్ఫూర్తిగా అభినందిస్తున్నాను' అని చంద్రబాబు శనివారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. 'ఈ లక్ష్యం గమ్యస్థానం కాదు. నిరంతర పురోగతికి పునాదిరాయి. మరింత ప్రభావవంతంగా పనిచేసేందుకు, భాగస్వామ్యాల బలోపేతానికి, రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి మరింత శ్రద్ధగా కృషి చేస్తాం" అని ఆయన వెల్లడించారు.

## భోగాపురం విమానాశ్రయం. ట్రయల్ రన్‌కు సిద్ధం

మొదటి పేజి తరువాయి

కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ తిరగబోతోంది. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట రూపుదిద్దుకుంటున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇప్పుడు శరవేగంగా వాస్తవ రూపం దాల్చుతోంది. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ఒక అద్భుతం. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో పనులు ఊహించని వేగంతో సాగుతూ అనుకున్న దానికంటే ముందే సిద్ధం అయ్యింది. జీఎంఆర్ గ్రూప్ ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తోంది. దీనికి పౌర పనుల కాంట్రాక్టును ఎల్ &టి సంస్థ చేపట్టింది. వీరు 40 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు చేపడతారు. సుమారు 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేను ఇక్కడ నిర్మిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానాలైన ఎయిర్ బస్ ఎ380, బోయింగ్ 47-8 వంటి భారీ విమానాలు, వైడ్-బాడీ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అయ్యేందుకు వీలుగా రన్ వే నిర్మించారు.

## కొండగట్టు అంజన్న దయతోనే నాకు పునర్జన్మ

మొదటి పేజి తరువాయి

ఇచ్చారు. భవిష్యత్తులో సైతం ఆలయ అభివృద్ధికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కొండగట్టుకు నిధులు కేటాయించినందుకు ఏపీ సీఎం చంద్రబాబుకు, టీటీడీకి ధన్యవాదాలు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఆల యాల అభివృద్ధికి కృషి చేస్తున్నదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. గిరిప్రదిక్షణ తెలుగు రాష్ట్రాలకి, దేశానికి కూడ రక్ష అని అన్నారు. కొండగట్టు గిరి ప్రదిక్షణ కి అందరం కలిసి కరసేవా చేద్దాం అని తెలిపారు. తిరుపతిలా అభివృద్ధి చేస్తాం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ పుణ్యక్షేత్రాల్లో ప్రధానమైన కొండగట్టుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి వచ్చి దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయానికి టీటీడీ నిధులు అందివ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపా రు. కొండగట్టు అలయ అభివృద్ధికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. దీక్ష విరమణ, దర్శనం కోసం వచ్చే భక్తులకు గదుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేశామని, భవిష్యత్తులో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించి ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం లాగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పవన్‌కు ధన్యవాదాలు: ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యంచొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మాట్లాడుతూ.. కొండగట్టులో పవన్‌కళ్యాణ్ సహకారంతో రూ.35.19 కోట్లతో దీక్ష విరమ ణ మండపం, 96 గదుల వసతి సము దాయానికి టీటీడీ నిధులు అందివ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో పాలు పంచుకున్న పవన్ కళ్యాణ్‌కు ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.చంద్రబాబు సహకారంతో..: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుటీటీడీ తరఫున కొండగట్టులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పవన్‌కల్యాణ్ టీటీడీకి లేఖ రాశారని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయు డు చెప్పారు. ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే ఆమోదం నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. టీటీడీ ఆధ్వర్యంలో కొండగట్టులో అనేక అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు బి ఆనంద సాయి, బి మహేందర్‌రెడ్డి, టీటీడీ ఎల్ఏసీ చైర్మన్ ఎన్ శంకర్‌గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి




వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదవరంగల్ ప్రతినిధి, 3 జనవరి, తరంగాలు:సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు .సావిత్రిబాయి పూలే 159 వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్యకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.భారత రాజ్యాంగంలో విద్యా హక్కు చట్టం, సమానత్వ చట్టాలు పొందుపరచడం జరిగిందని అన్నారు. ప్రత్యేకించి మహిళా విద్య కోసం ఆమె చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు మహిళ విద్యకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు.మహిళలు




మానసికంగా, భావోద్వేగపరంగా ఎంతో బలమైనవారని అన్నారు. నేటి పురుషులు మహిళలకు సహకరిస్తుండటం అభినందనీయమని అన్నారు. మైత్రి, గార్గి వంటి మహనీయ మహిళలను అందించిన దేశం భారతదేశమని చెప్పారు. అదే కోవకు చెందిన మహిళామూర్తి సావిత్రిబాయి పూలే అని, జ్ఞానం కలిగిన మహిళతోనే గొప్ప సమాజం నిర్మితమవుతుందని స్పష్టం చేశారు. వివక్ష, అణిచివేత ఉన్న కాలంలో మహిళా విద్య ద్వారా చైతన్యం నింపిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని తెలిపారు. నేటి మహిళలు సాంకేతికతను అత్యుత్తమంగా వినియోగించుకోవాలని సూచించారు. అడ్డంకులను అధిగమించినప్పుడే విజయం సాధ్యమని, లోపాలను సరిదిద్దుకుంటూ క్షమాగుణంతో ముందుకు సాగాలని అన్నారు. బాలిక విద్య వల్ల సమాజంలో గణనీయమైన మార్పులు వచ్చాయని, విద్యార్థుల్లో ప్రేరణ కోసం 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని అమలు చెస్తున్నట్లు తెలిపారు.విద్యా బోధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని మహిళా ఉపాధ్యాయినులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు




# సావిత్రి బాయి పూలే చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకం

### స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే 195వ జయంతి

ఖమ్మం ప్రతినిధి, జనవరి 03,తరంగాలు:సావిత్రి బాయి పూలే చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమనితెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం అన్నారు. శనివారం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నయా బజార్ స్కూల్ గ్రౌండ్ లో సావిత్రి బాయి పూలే 195వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం ప్రినిసిపాల్,హెడ్ మస్టర్ పాల్గొనిసావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళల విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సావిత్రి బాయి పూలే చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు సన్మానం చేసిన అనంతరం విద్యార్థులకు పండ్లు,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వనిత,స్కూల్ హెడ్ మాస్టర్ ఉషా రాణి,ప్రముఖ అంబేద్కర్ వాది జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్,వార్డెన్ సైదులు,నివాస్ న్యూస్ ఛైర్మన్ డాక్టర్ ప్రకాష్ జాదవ్,ప్రియదర్శిని ప్రిన్సిపాల్ రామారావు,రాజేష్,టి ఎస్ ఎస్ ఏ నాయకులు మోహనచంద్, కొప్పుల రామారావు,సీనియర్ జర్నలిస్ట్ పాగా యోనా,అశోక్, నన్నే సాహెబ్,విద్యార్థులు, విద్యార్థినులు, సావిత్రి భాయి పూలే అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.








## రైతులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా యూరియా పంపిణీ

### సెంటర్లను సందర్శించిన వ్యవసాయ అధికారి బి.వెంకన్న



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 03, తరంగాలు: కేసముద్రం మండలంలో శనివారం రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ప్రైవేటు డీలర్ల ద్వారా కేసముద్రం మండల రైతులకు గ్రామాల వారిగా రైతు భరోసా పోర్టల్ నుంచి రైతుల లిస్టులు ఒకరోజు ముందు గ్రామాలకు పంపించి శనివారం సుమారు 2,844 బస్తాలను రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ చేయడం జరిగింది. కేసముద్రం మండలం లోని వివిధ యూరియా పంపిణి సెంటర్ల ను మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి. వెంకన్న పంపిణీ విధానాన్ని పరిశీలించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ...రైతులు ఎవరు యూరియా కోసం ఆందోళన చెందవద్దని మండలానికి కావలసినటువంటి యూరియా రైతులకు విడతలవారీగా తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందని కావున రైతులు ఎవరు అధైర్య పడవద్దని వారు సూచించారు.అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా యూరియా డిస్ట్రిబ్యూషన్ యాప్ ద్వారా పంపిణీ చేసే విధానంలో రెండో విడతలో ఉన్నందున త్వరలో యాప్ అందుబాటులోకి వస్తుందందున కేసముద్రం మండలంలోని ప్రతి రైతు గూగుల్ ప్లే స్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ ను ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని అప్డేట్ చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి బి వెంకన్న,పోలీసు శాఖ సిబ్బంది వెంకన్న, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలు వ్యవసాయ విస్తరణ అధికారులు జిపిఓ లు పాల్గొన్నారు.

## శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి.03, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని పేర్కొన్నారు. మహిళలకు విద్య లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదన్న ఆలోచనతో ఆమె చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.మహిళలు విద్య, ఆత్మవిశ్వాసం, ధైర్యంతో ముందుకు సాగాలని, ప్రతి విద్యార్థిని సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు.

## ప్రాజెక్టులపై అసెంబ్లీలో రెండు తీర్మానాలు

హైదరాబాద్, జనవరి 3 (విజయక్రాంతి) : సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ తర్వాత రెండు తీర్మానాలు ప్రవేశపెట్టగా, సభ ఆమోదించింది. ఈ తీర్మానాలను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని నిర్ణయం తీసుకున్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు (90 టీఎంసీలతో త్రాగునీరు,* ప్రభుత్వం చేపడుతున్న పోలవరం లింక్ ప్రాజెక్టు లేదా పోలవరం నల్లమలసాగర్ లింక్ లేదా ఏ ఇతర రూపంలోనైనా గోదావరి జలాల తరలింపునకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎలాం టి అనుమతులూ ఇవ్వొద్దని తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వరంగల్ ప్రతినిధి, జనవరి 03,తరంగాలు : మృతుల కుటుంబాలనువరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పరామర్శించారు.ధర్మసాగర్ మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటే శ్రీనివాస్ తల్లి వెంకమ్మ మరణవార్త తెలుసుకున్న వెంటనే వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వారి నివాసానికి చేరుకున్నారు. వెంకమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గంటే శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరంధర్మసాగర్ మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక విన్నూ తండ్రి చిలుక దయాకర్ (డీలర్) ఇటీవల మృతి చెందగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వారి నివాసానికి చేరుకుని చిలుక దయాకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



### లిటిల్ సిటిజన్ స్కూల్ అమీనాపురం సావిత్రిబాయి పూలే జయంతి

### నేటిమహిళ,ఉపాధ్యాయులకుసావిత్రిబాయి పూలే ఆదర్శంప్రధానోపాధ్యాయులు రాయిలీకోటేశ్వరు

కేసముద్రం,మహబూబాబాద్,ప్రతినిధి,జనవరి. 03, తరంగాలు:శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అమీనాపురం గ్రామంలో లిటిల్ సిటిజన్ స్కూల్ నందు, సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది దేశంలోనే మొట్టమొదటిగా స్త్రీల కోసం సావిత్రిబాయి పూలే పాఠశాలలు ఏర్పాటు చేసి కులాలకతీతంగా విద్యా బోధన చేసి చైతన్యవంతులను చేసినట్లుగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించనైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాయిలీ కోటేశ్వర్లు, కరస్పాండెంట్ రాయిలీ శకుంతల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అర్షనపల్లి శ్రీరామ్ భూపాల్ ను కలిసిన కరిమబాద్ బీజేపీ యువ నాయకులు



ఐనవోలు, జనవరి 02,తరంగాలు :ఐనవోలు మండలం పంతిని గ్రామ సర్పంచ్ గా ఎన్నకైన అర్షనపల్లి శ్రీరామ్ భూపాల్(కన్నయ్య) నుకరిమబాద్ బీజేపీ యువ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగాసర్పంచ్ అర్షనపల్లి శ్రీరామ్ భూపాల్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీమాబాద్ బిజెపి నాయకులతోపాటు ఈ పంతిని బీజేపీ నాయకులు కల్లెపు విజయ్,నర్మేట కమల్ కుమార్, వడ్డేపల్లి ప్రణయ్, దొంతి సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు గుర్తిస్తే ఇండ్ల కోసం ఇస్తాం --రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 03 తరంగాలు : రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా జరుగుతుందని, ఇప్పటికే ఒక విడత ఇండ్లు మంజూరు చేశామని, మరో మూడు విడతలుగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వంలాగ ఎన్నికలప్పుడే ఇండ్ల గురించి హామీలు ఇవ్వకుండా తాము చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. పేదవాని ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి సంవత్సరం మార్చి-ఏప్రిల్ నెలల కాలంలో ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. శనివారం శాసనసభలో పలువురు శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సవివరంగా సమాధానాలు ఇచ్చారు. ఇప్పటికే తొలి విడతగా మంజూరు చేసిన 4.50 లక్షల ఇండ్లలో సుమారు 3లక్షల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, సుమారు 52వేల ఇండ్లు గృహప్రవేశానికి సిద్దంగా ఉన్నాయని తెలిపారు. వచ్చే వర్షాకాలంలోగా తొలివిడత మంజూరైన ఇండ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరో మూడువిడతలుగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించి అసంపూర్తిగా వదిలేసి, ఆర్థిక సాయం అందించని ఇండ్లకు తమ ప్రభుత్వం 204 కోట్ల రూపాయిలను విడుదల చేసిందని, రాష్ట్రంలోని 133 కాలనీల్లో 36వేల ఇండ్లు మొండిగోడలతో మిగిలిపోయాయని, మౌళిక సదుపాయాలకు నోచుకోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సిఎం భట్టి సూచనల మేరకు744 కోట్ల రూపాయిలతో పౌర సదుపాయాలు కల్పించామని తెలిపారు. కొన్ని 2 బిహెచ్‌కే ఇండ్లను నిర్మించి ఎవరికీ కేటాయించలేదని, అసంపూర్తి ఇండ్ల కోసం 455 కోట్ల రూపాయిలు మంజూరు చేశామని వీటిని కూడా అర్హులకు అందజేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలోని పెద్దమనిషి హామీ ఇచ్చి వదిలేసిన వాసాలమర్రిలో కూడా తామే ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి సభకు తెలిపారు. 2బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి అర్హులకు పార్టీప్రమేయం లేకుండా మంజూరు చేస్తామని అసంపూర్తి ఇండ్ల పూర్తి కోసం నిధుల మంజూరుకు ఇప్పటికే క్యాబినెట్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుందని, అర్బన్ పాలసీ మేరకు త్వరలో లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. 2014లో రాష్ట్రంలో 3లక్షల రూపాయిల ఖర్చుకాగల ఇండ్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసి నిధులు విడుదల చేయలేదని. అదేవిధంగా సుమారు 12 వేల ఇండ్లను పునాదుల స్థాయిలోనే వదిలేసినందున వీటిపై నిర్ణయం తీసుకోవాల్సిఉందని తెలిపారు. ఈ పథకం కింద లబ్దిదారుల కు అప్పటివర కు జరిగిన చెల్లింపులు మినహా మిగిలిన మొత్తాన్ని ఇస్తామని, అర్హులను గుర్తించి నిజమైన పేదలకు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన 2బిహెచ్‌కే ఇండ్ల నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పన, ప్రజాప్రతినిధుల సూచనల అమలు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో గృహనిర్మాణానికి స్థలాలను గుర్తించి మంజూరు చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇండ్ల సమస్యలపై ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 వారీగా గుర్తిస్తామని, రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మందిని గుర్తించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సిద్దంగా లభ్యమయ్యే స్థలాలను గుర్తిస్తే వాటిని నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా మంజూరు చేస్తామని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో 400-600 చదరపు అడుగుల పరిమితికి మించి ఇండ్లు నిర్మించుకున్నవారికి మినహాయింపు ఇస్తామని, గిరిజన ప్రాంతాల్లో అటవీశాఖతో సమస్యలు రాకుండా స్థలాల మంజూరు, ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. సింగరేణి ప్రాంతంలో ఇండ్ల పట్టాల పెండింగ్ సమస్యను కూడా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్దిక ఒడుదుడుకులు ఉన్నాసరే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన టి ఎన్ జి ఓస్ యూనియన్

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 03 తరంగాలు : ఈరోజు టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీస్, ఖమ్మం నందు మహిళా విద్యా ప్రకాశదీప్తి,సామాజిక సంస్కరణ యోధురాలు, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమం టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హాజరైన మహిళా ఉద్యోగులకు శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా మహిళలకు విద్యావకాశాలు కల్పించేందుకు తన జీవితాన్ని అర్పించిన మహోన్నత యోధురాలుగా నిలిచారని, మహిళా సాధికారత, సమానత్వం, విద్యా హక్కు కోసం చూపిన దారి నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తన ఆలోచనలు, విలువలు స్ఫూర్తిగా తీసుకొని, బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వ సాధనలో టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు ముందుంటుందని, సంఘ నాయకత్వంలో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు చదువుకోవటమే నేరం అనుకునే రోజులలో భర్త ప్రోత్సాహంతో తను చదువుకొని, ఆనాటి ఆడపిల్లలకు చదువు చెప్పి దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా ఘనతకెక్కిన సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం. వారి స్ఫూర్తితో మనమందరం ముందుకు వెళ్లాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, జాయింట్ సెక్రెటరీ బుస చంద్రశేఖర్, నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి,రఘునాథపాలెం యూనిట్ కార్యదర్శి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, మెడికల్ ఫోర్ అధ్యక్షులు సైదులు, జాయింట్ సెక్రెటరీ కృష్ణ, వీరన్న, టీఎన్జీవోస్ నాయకులు ఎం.కోమలి, పి.మాధురి, బుర్రి వెంకటేశ్వర్లు, సిహెచ్.నాగమణి, బాలాజీ, ఎం.బాలు, కే.నరేందర్ రెడ్డి, ఎన్.రమేష్, తదితరులు పాల్గొన్నారు





## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే

### ప్రధానోపాధ్యాయురాలు ధార సోనియా డేనియల్



పాలేరు ఆర్సీ, 03 జనవరి ( తరంగాలు) : సామాజిక రుగ్మతలపై సమరభేరి మోగించిన సంఘ సంస్కర్త,తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయురాలు ధార సోనియా డేనియల్ అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని విద్యావికాస్ విద్యానికేతన్ లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సోనియా డేనియల్ మాట్లాడుతూ నాటి సమాజంలో జరుగుతున్న బాల్యవివాహాలను, మహిళలపై దాడులను అడ్డుకుని,సమాజం విద్య ద్వారానే చైతన్యం అవుతుందని మహిళ పాఠశాల ప్రారంభించిందని చెప్పారు.ఆధిపత్య ధోరణిని ధిక్కరించి ఎన్నో అవమానాలు,అవహేళనలను అధిగమించి మహిళలకు చదువు,సంస్కారం నేర్పిన ధీర వనిత అని కొనియాడారు.నేడు ఎందరో మహిళ మణులు విద్యనభ్యసించి అనేక రంగాల్లో అధికారులుగా రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చూపిన మార్గమేనని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయి నీలు వెంకటరమణ, ఉషారాణి, సునీత, ఉష శ్రీ,రమణ, నాగరాణి, అశ్విని, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



వర్ధన్నపేట్ ప్రతినిధి, జనవరి 3,(తరంగాలు): మండలంలోని బండవతపురం గ్రామంలో అంబేద్కర్ సెంటర్ దగ్గర సుమలత యాకాంబరం ఆధ్వర్యంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలతో పాటు మహిళల విద్యాభివృద్ధికి అంకితమైన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దశరథం, ఉప సర్పంచ్ సుకన్య, వార్డు సభ్యులు వంశీ, నిర్మల, సుప్రియ, కళ్యాణి, అజీమ్,విజయ్, పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సెంటర్ దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో సుమలత మాట్లాడుతూ, మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆశయాలను నేటి తరం విద్యార్థులు ఆచరించాలని సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టినారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కేంద్రాల్లోనూ ఐటీని విస్తరిస్తాం

హైదరాబాద్, జనవరి 03 (విజయక్రాంతి): ఐటీ పరిశ్రమలను హైదరాబాద్ కేంద్రంగానే కాకుండా జిల్లా కేంద్రాల్లోనూ విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్రామీణ ప్రాంతా ల్లో నైపుణ్యమున్న విద్యార్థులున్నారని, అందరూ ఉద్యోగాల కోసం హైదరాబాద్ నగరానికి రాకుండా అక్కడే ఉద్యోగాలు చేసుకునేలా పరిశ్రమలను విస్తరిస్తామన్నారు.

## గురు స్వామి బోగోజు నాగేశ్వర చారి జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి. 0 3, తరంగాలు:కేసముద్రం శ్రీధర్మశాస్త దేవాలయంలో గురు స్వామి బోగోజు నాగేశ్వర చారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరుముడి ధరించి ఆలయానికి వచ్చిన అయ్యప్ప మాలదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు పోలేపల్లి యాకూబ్ రెడ్డి, పొదిల నరసింహారెడ్డి, పెరుమాండ్ల ఎల్లగౌడ్ పాల్గొన్నారు. అలాగే ఇనుగుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, కేసముద్రం బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అదేవిధంగా గాంతి వెంకటరెడ్డి, చింతా కరుణాకర్, కొత్తపల్లి శేఖర్, బోగోజు వేణుగోపాలాచారి,గురుస్వామి బానోతు సుమన్, శ్రీను, ఉమేష్, సురేష్ అరుణ్, లకావత్ సందీప్, గూగులోతు హరీష్, సామల సంతోష్, గడిదాస్ నీరజ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మేడారం ప్రధాన పూజారి అరాచకాలు అడ్డుకోవాలి


-మంత్రి పేరు చెడగొడుతున్న పూజారి జగ్గారావు!-
మేడారంలో గిరిజనేతరుడు సదానందం ఆగడాలు!
-నిరుపేద ఆదివాసీ లింగరాజు భూమి కబ్జా!
-మంత్రి సీతక్క జోక్యం చేసుకోవాలి
-బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి!
-దళితసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్!



ములుగు ప్రతినిధి, జనవరి 03,తరంగాలు: మేడారం సమ్మక్క,సారక్క జాతర ప్రధాన పూజారి సిద్దబోయిన జగ్గారావు అరాచకాలు,అక్రమాలను అడ్డుకోవాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.శనివారం బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన జగ్గారావు తో పాటు ఆయన బినామీ అయినా భూకబ్జాదరు ముదురుకోల సదానందం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ మేడారం జాతర దగ్గర సర్వే నెంబర్ 20 లో ఆదివాసి గిరిజనుడైన మల్యాల లింగరాజుకు 30 గుంటలు వచ్చిందని భూమి వారసత్వంగా వచ్చిందని ఈ భూమిని అతడే సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ భూమిపై కన్నేసిన ప్రధాన పూజారి జగ్గారావు తో పాటు గిరిజనేతరుడైన ముదురుకోల సదానందము వ్యాపారులకు సదరు భూమిని కిరాయికి ఇస్తూ,కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ, పెద్ద సంఖ్యలో గుర్తుతెలియని వ్యక్తులను వెంట తీసుకువచ్చి బాధిత కుటుంబ సభ్యులను బెదిరిస్తూ,భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్ర మంత్రి ధనుసరి సీతక్క స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని లేనిపక్షంలో దళిత,గిరిజన,ఆదివాసి, పెద్దఎత్తున ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కలకోటి మహేందర్, బిఆర్ఎస్ నాయకుడు మాట్ల రాజ్ కుమార్,సామాజిక కార్యకర్త పెరుక భాస్కర్,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు మల్యాల మనోహర్, తదితరులు పాల్గోన్నారు

# విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదువాలి

### రైల్వే సర్కిల్ ఇన్స్ పెక్టర్ సురేష్ గౌడ్
### చదువుతోనే మన తలరాత మారుతుంది..
### బంగారు భవిష్యత్ కొరకు విద్యార్థులు కస్టపడి చదువాలి



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి.03, తరంగాలు:కేసముద్రం మండలం ఉప్పరపల్లిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుర్ర సాయిలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 120 విద్యార్థులకు స్పోర్ట్ డ్రెస్ ల పంపిణి చేశారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన మాయ మస్తాన్ మ్యాజిక్ షో విద్యార్థులను అలరించింది పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు సహకరించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి రైల్వే సర్కిల్ ఇన్స్ పెక్టర్ బుర్ర సురేష్ గౌడ్ మాట్లాడుతూ...విద్యార్థులు లక్ష్యంతో చదువాలని ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్నది సాధించే వరకు ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందేలా గ్రామంలోని ప్రభుత్వ ఉద్యోగులం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రుల సునీతకుమారస్వామి, ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య, ఎంఈఓ కాలేరు యాదగిరి, మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ యుగంధర్ యాదవ్, జోగు డాంగయ్య, మహేశ్వరచారి, గోపి నాథ్, సంపత్, నూకల వెంకటేశ్వర్లు, అనిల్, సందీప్, విజేందర్, శ్రీనివాస్, జ్యోతి, బాలకుమార్, మంద ప్రవీణ్, వినోద్ రాజు, సురేష్, ఎర్రుల మహేందర్, ఎస్సల్ల రాజు, మద్ది దేవేందర్, అరుణ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు



# అంగన్ వాడీ కేంద్రంలో యూనిఫాం అందజేత.

.పాలేరు ఆర్సీ, 03 జనవరి (తరంగాలు) : అంగన్ వాడీ కేంద్రాలలో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని నరసింహులగూడెం సర్పంచ్ సరిత అన్నారు. నర్సింహులగూడెం గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ సరిత, ఉప సర్పంచ్ ఉష, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, సెక్రెటరీ పాషా, స్కూల్ హెచ్ఎం ఆధ్వర్యంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచులకు అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల బలోపేతంలో భాగంగా విద్యార్థులందరూ ఏకరూప దుస్తులతో ఉండాలనే ఉద్దేశంతో యూనిఫాం అందించిందని తెలిపారు. గ్రామంలోని పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందుతుందని తెలిపారు.





విద్యార్థులకు మానసిక ఆనందం కోసం అనేక రకాల ఆటలు, పాటలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల పిల్లలకు పాఠశాల అంటే భయం పోతుందని తెలిపారు. ప్రాథమిక దశలో వారికి విద్యాబోధన సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్పలత, నర్సింహులగూడెం సర్పంచ్ సరిత, ఉప సర్పంచ్ ఉష, అంగన్వాడి టీచర్లు లక్ష్మీకుమారి, జానకమ్మ హెల్పర్ నాగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మోడల్ స్కూల్ మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయ బృందం

**చదువు కోసం పోరాడిన అక్షర జ్యోతి... ప్రిన్సిపాల్ పరిమి నవీన్ కేసముద్రం,**

మహబూబాబాద్, ప్రతినిధి,జనవరి. 0 3, తరంగాలు:శనివారం మోడల్ కళాశాల, పాఠశాల కల్వల యందు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మధ్య యుగపు చీకటి రోజులలో సమాజం అందాకారంలో బంధించబడి పరిస్థితులు ఉన్న రోజులవి అన్నారు. మూడవిశ్వాసాలతో, సాంఘిక దురాచారాలతో వెలుగొందితూ.. స్త్రీలకు చదువుకునే అవకాశం లేక, స్త్రీలు అనగదొక్కబడుతున్న కాలంలో... భర్త జ్యోతిబాపూలే సహకారంతో చదువుకొని భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు గాయించిందని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మొదటి బాలిక పాఠశాలలను స్థాపించింది. స్త్రీ విద్యకు పునాది వేయడం జరిగింది.



పుస్తకం పట్టిన చేతులు భవిష్యత్తును మార్చగలరని, అందాకారాన్ని చీల్చన విద్యా దీపం అని కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థి నీలంతా బాగా చదువుకొని సమాజ సేవలో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం. మద్దినేని వీరబాబు, సోమయ్య, రమేష్, చంద్రమోహన్, పార్థు, కృష్ణ నాయక్,చంద్రశేఖర్, నాగరాజు, పూర్ణ, నరసయ్య, సురేందర్, యాకయ్య పిడి లలిత, శ్రీదేవి, విజయ కుమారి, శ్వేత, జయ రేఖ, రేణుక, అరుణ భాయ్, ప్రవళిక, రమ్య, విద్యార్థులు, పాల్గొన్నారు

## సీతారాములు నాయుడు సేవలు మరువలేనివి



పోలాకి,: నరసన్నపేట మాజీ శాసనసభ్యులు డోలా సీతారాములు నాయుడు సతీమణి విశాలక్ష్మమ్మ ఇటీవల మరణించారు. ఈవిషయం తెలుసుకున్న శ్రీకాకుళం డిసిసిబి మాజీ అధ్యక్షులు డోల జగన్ ను తన స్వగ్రామం వెల్లి పలువురు నేతలు పరామర్శించారు. జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ఏఐటికేఎస్ఎస్ తూర్పుకాపు జాతీయ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, మాజీ శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్, ఏఐటికేఎస్ఎస్ జాతీయ గౌరవఅధ్యక్షుడు పతివాడ గిరిశ్వరరావు, ఏపిటికేఎస్ఎస్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బలగ మల్లేశ్వరరావు, తూర్పుకాపు శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కొబగాపు గౌతమ్, జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి చిట్టి భాస్కర్, జిల్లా నాయకులు మామిడి విష్ణుమూర్తి, యాబాజీ చంద్రశేఖర్, రెడ్డి,మిరియాపల్లి క్రిష్ణ,తూర్పుకాపు ప్రముఖ సీనియర్ న్యాయవాధులు వాన్న క్రిష్టచందు, గేదేల వాసుదేవరావు కొమ్ము రమణమూర్తి,ఆపీస్ నాయుడు,మజ్జి గోపాల క్రిష్ణ,తూర్పుకాపు పోలాకి మండల అధ్యక్షులు వల్లంనాయుడు,గ్రామ సర్పంచ్ లక్మినారాయణ,సాసుబిల్లి క్రిష్టబాబు శ్రీరాములునాయుడు, మాజీ జడ్పీటీసీ సనపల నారాయణరావు తదితరులు డోల జగన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. విశాలాక్షమ్మ చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించి వారికి సంతాపాన్ని తెలియజేశారు. ముందుగా పోలాకి గ్రామంలో ఉన్న స్వర్గీయ డోల సీతారాలుములునాయుడు వర్ధంతిని పురస్కరించుకొని అయన విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు

## అమ్మా.. రావట్లేదు.. నాన్నకీ కుదరట్లేదు..

పాతశ్రీకాకుళం, :టెక్కలి మండలం పోలవరం జడ్పీహెచ్ఎస్లో జులై 10న జరిగిన మొదటి పీటీఎంకు 420 మంది హాజరుకాగా, డిసెంబర్ 7న జరిగిన రెండో సమావేశానికి ఆ సంఖ్య 157 మందికి పడిపోయింది. అదే మండలంలోని రావివలస ఎంపీపీ పాఠశాలలో మొదటిసారి 158 మంది రాగా.. రెండో మీటింగ్కు 40 మంది మాత్రమే వచ్చారు. లావేరు మండలం వెంకటాపురం జడ్పీ హైస్కూల్లో మొత్తం 453 మంది విద్యార్థులుండగా.. మొదటి పీటీఎంకు 245 మంది, రెండో దానికి 135 మంది మాత్రమే హాజరయ్యారు. పిల్లలు బడికి వెళు న్నారు సరే.. అక్కడ ఎలా ఉంటున్నారు.. బాగానే చదువుతు న్నారా.. ఇంట్లో ఏం చేస్తే మరింత మెరుగుపడతారు వంటి విషయాలు తెలుసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుంది. పాఠశాలలో జరిగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం)కు వెళ్తే ఆ విషయాలన్నీ తెలుస్తాయి. చాలా మంది అమ్మానాన్నలు టీచర్స్ మీటింగ్కు హాజరయ్యేందుకు ఏ మాత్రం ఆసక్తి చూపట్లేదు. ఇలాగే ఊరుకుంటే ఆ ప్రభావం పిల్లల భవిష్యత్తుపై పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. కఠినంగా వ్యవహరిస్తేనే మార్పు..పిల్లల చదువు విషయంలో బాధ్యతగా వ్యవహరించని తల్లిదండ్రులపై ప్రభుత్వం కొంత కఠినంగా వ్యవహరిస్తే తప్ప పరిస్థితిలో మార్పు రాదని విద్యావేత్తలు అంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల(తల్లికి వందనం) డబ్బులు పడకపోతే కార్యాలయాల చుట్టూ వారాల తరబడి తిరిగేవారు బడిలో విద్యాపరంగా బిడ్డలు సాధించిన పురోగతి, ప్రవర్తన గురించి తెలుసుకునేందుకు సమయం కేటాయించ కపోవడం బాధాకరమని చెబుతున్నారు. పీటీఎంలకు హాజరయ్యే వారికే సంక్షేమ పథకాల నగదు జమ చేసేలా నిబంధన తీసుకొస్తే పరిస్థితి మెరుగుపడొచ్చని అభిప్రాయపడుతున్నారు. కలిగే నష్టాలు.. చదువులో పురోగతి సాధించే వీలులేక మరింత వెనుక బడి పోతారు. చెడు అలవాట్లు, తప్పుడు సావాసాలను గుర్తించే అవకాశం ఉండదు. వాస్తవాలు తెలియవు.. పిల్లలు చెప్పేదే అటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నమ్ముతారు. తల్లిదండ్రుల కష్టం బూడిదలో పోసిన పన్నీరవుతుంది.

## దేవా లొంగుబాటు

హైదరాబాద్, సిటీ : దశాబ్దాలపాటు దండకారణ్యాన్ని తమ కంచుకోటగా మార్చు కుని, ప్రభుత్వాలకు సవాలు విసిరిన మావోయిస్టు పార్టీకి పార్టీ సైనిక దళానికి వెన్నుముకగా నిలిచిన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్జీఏ) బెటాలియన్ చీఫ్ బర్సే దేవా అలియాస్ సుక్క, పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి వెంకటేష్, ఆయన భార్య అడ్లూరి ఈశ్వరి రేమ సహా మొత్తం 20 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ డీజీపీ శివధర్రెడ్డి ఎదుట లొంగిపోయారు.

## సమాజం లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది

**-ఎంపిడీఓ శంకర్ నాయక్ అమ్మాయిలు**


**ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి-పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్**



పర్వతగిరి, జనవరి 03,తరంగాలు: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని అన్నారు. పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు స్వేరోస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్ హాజరై మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదని అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న పర్వతగిరి ఎంఈఓ బిక్షపతి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్, సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ చదువు ద్వారా మాత్రమే పేదరికాన్ని జయించగలమని అన్నారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భయపడకుండా ముందుకు పోవాలని విద్యార్థినులకు సూచించారు. స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సిద్దు, గర్ల్స్ కన్వీనర్ తేజస్విని, అధికార ప్రతినిధి జయరాజ్ లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల విద్య కొరకు అందించిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పనిచేయుచున్న మహిళా ఉపాధ్యాయులందరికీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్ పి శ్రీనివాస్, స్వేరోస్ నాయకులు గౌతం, విజయ్, ప్రవీణ్ కేజీబీబీ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## ఈ జాతకు పార్టీ మండల కార్యదర్శి గా జువారి.

రమేష్జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 3,(తరంగాలు): ఈ జాతకు పార్టీ మండల కార్యదర్శి జువారి.రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజిరెడ్డి పాల్గొని మాట్లాడారు ఈ జాతలో పార్టీ జిల్లా సహాయకార్యదరర్శులు అది సాయన్న ఆకుల శ్రీనివాస్ పాతురి. సుగుణమ్మ సోప్పరి సోమయ్య మండల నాయకులు పెండ్యాల.సమ్మయ్య ఎండీ యాకుబ్ పాషా మాజీ సర్పంచ్ ఉప్పునుతుల మల్లయ్య వడలకొండ



సుధాకర్ మంద బుచ్చయ్య కూరపటి చంద్రమౌళి అన్నెపు అజయ్ బుల్లె దూడయ్య వేల్పుల పెద్ద రాములు రడపక సత్తయ్య మండల గట్టుమల్లు డి హెచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు కలకోటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## భవితకు బాట.

కోటబొమ్మాళి :ఇంటర్మీడియట్ దశ నుంచే విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకునేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జూనియర్ కళాశాలల్లో గ్రంథాలయాలు సిద్ధం చేసింది. వైకాపా పాలనలో చివరి మూడేళ్లు పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తిగా నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఇంటర్ విద్యకు జవసత్వాలు అందిస్తోంది. మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తోంది. ఇంటర్ అర్హతతో నిర్వహించే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే చర్యలు తీసుకుంది. నేషనల్ బుక్ ట్రస్ట్ నుంచి భవిష్యత్తు లక్ష్యాల సాధన, వ్యక్తిగత (పర్సనాలిటీ) అభివృద్ధి, తెలుగు అకాడమీ పాఠ్యాంశాలు, ప్రముఖుల జీవిత చరిత్ర, పిల్లల అభ్యసన సామర్థ్యం తెలుసుకునే విలువైన పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచారు. తల్లిదండ్రుల సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి, లోపాలను పారదర్శకంగా తెలియజేస్తున్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రిన్సిపల్స్ వివరిస్తు న్నారు. ఇదీ పరిస్థితి: జూనియర్ కళాశాలల్లో అవసరం మేరకు గ్రంథ పాలకులు లేకపోవడంతో అధ్యాపకులే పర్యవేక్షిస్తున్నారు. 38 కళాశాలలకు 10 మంది మాత్రమే ఉన్నారు. పూర్తి స్థాయిలో నియామకాలు జరిగితే చక్కటి ఫలితాలు సాధించే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. గ్రంథాలయాలకు ప్రత్యేకంగా గదులు కేటాయించాలని విద్యార్థులు కోరుతున్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

హనుమకొండ ప్రతినిధి, 3 జనవరి, తరంగాలు:

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి





పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి విద్యా బోధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన మహిళా ఉపాధ్యాయినులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వైవి గణేష్, డీఈవో గిరిరాజ్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నడికూడ మండల సర్పంచ్ల ఫోరం

# అధ్యక్షుడిగా పెద్ద బోయిన రవీందర్ యాదవ్..

నడికూడ జనవరి 03 తరంగాలు

పరకాల శాసనసభ సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు నడికూడలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నార్లపూర్ గ్రామ సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ ను నడికూడ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణాపురం సర్పంచ్ పెండ్లి లక్ష్మి, కార్యదర్శిగా కంటాత్మకూర్ సర్పంచ్ కొంగంటి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా రాయపర్తి సర్పంచ్ రాజు, జగత్ ప్రకాష్, కోశాధికారి గా ధర్మారం





సర్పంచ్ భాషిక ఎల్లస్వామి లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండలంలోని సర్పంచులు కుడ్ల మల్లాల్ రావు, చర్లపల్లి రేణుక, చౌటుపర్తి రూప, ధర్మారం ఎల్లస్వామి, కౌకొండ ఓదెల శ్రీలత, ముస్త్యాల పెల్లి వెంకటేష్, నర్సక్కపల్లి ముత్యాలు,పులిగిల్ల రాధ, సర్వాపూర్ శ్రీలత, వరికోల్ కుమారస్వామి, కంటాత్మకూర్ కొంగంటి తిరుపతి, రాయపర్తి రాజు జగత్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నడికూడ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమార్ స్వామితో పాటు వివిధ గ్రామాల, మండల స్థాయి నాయకులు హాజరయ్యారునూతనంగా ఎన్నికైన పదాధికారులను అభినందిస్తూ, మండల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# మహిళా అభ్యున్నతికి దిక్సూచి సావిత్రిబాయి పూలే

**- నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్**




వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 03,తరంగాలు :సావిత్రిబాయి పూలే మహిళా అభ్యున్నతికి దిక్సూచి అని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్, ఉపసర్పంచ్ మేకల దేవేందర్ అన్నారు. శనివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో మాత సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం గ్రామంలోని పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ కుల వ్యవస్థ కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంటరాని వారికి చదువు ద్వారానే జ్ఞానంతో కుల వ్యవస్థను నిర్మూలించవచ్చని సంకల్పంతో తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో భాగంగా ఈ దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని ఘటించి అంటరాని మహిళలకు

అగ్రకులాల మహిళలకు దిక్సూచిగా నిలిచి వారికి విద్యాబుద్ధులు నేర్పినటువంటి మాత సావిత్రిబాయి పూలే ప్రతి మహిళకు ఆదర్శమని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, గ్రామ వార్డు మెంబర్లు మొహమ్మద్ , గోలి సుధాకర్,ఆరెల్లి నాగరాజు, మరిపట్ల ప్రశాంత్, గ్రామ పెద్దలు గొల్లపల్లి యాదగిరి, మరిపట్ల బాబు, బిర్రు కుమారస్వామి, పొన్నం వేణు, మంద నిరంజన్ ,గజ్జల దేవేందర్, బిర్రు చిన్న యాకయ్య,జనగాం ఏకాంబరం, చిత్రబోయిన వెంకన్న,మరిపట్ల సందీప్,ఆకారపు వెంకన్న, బిర్రు కుమారస్వామి, గజ్జల వేణు, భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బండౌతపురంగ్రామం లో నూతన పాలకవర్గం తొలి సమావేశం

వర్ధన్నపేట్ ప్రతినిధి,జనవరి 3,(తరంగాలు): బండౌతపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బత్తిని దశరథం అధ్యక్షతన తొలి గ్రామపంచాయతీ సమావేశం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఉప సర్పంచ్ మంద సుకన్య, వార్డు మెంబర్లు మారపెల్లి వంశీ, మరుపట్ల అశోక్, మరుపట్ల మస్తాన్, మరుపట్ల అజీమ్, ఎలకంటి విజయ్ మరుపట్ల నిర్మల, మరుపట్ల సుప్రియ,కలకోటి కళ్యాణి, రజిత తదితరులు హాజరయ్యారు. అలాగే ఈ సమావేశానికి పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రజలకు అందుబాటులో ఉండే పాలనపై తన అమూల్యమైన సందేశాలను నూతన పాలకవర్గానికి అందజేశారు గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని



పారదర్శకత్వం పాలనలో బండవతపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.


# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతాం

తొర్రూరు, జనవరి 03,తరంగాలు: రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, అన్ని వార్డులను కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన శనివారం తొర్రూరు మున్సిపల్ పరిధిలోని 5,7,9,11,12 వార్డులలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీలు అభివృద్ధి జరుగుతాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు కోట్లాది రూపాయలు మంజూరు చేసి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. పట్టణంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, రెండవ విడతలో అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు. త్వరలో పేదలను



గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల చేతుల మీదుగా అందిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,గంజి విజయపాల్ రెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, చాపల బాపురెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య, గుండాల నరసయ్య,జీనుగా సురేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న,వెంకటాచారి, గంజి దేవేందర్ రెడ్డి,దొంగరి రేవతి శంకర్,బిజ్జాల అనిల్, ముద్దసాని సురేష్, రాజేష్ యాదవ్, హేమంత్ నాయక్, దేవుడు, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 03,తరంగాలు : త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలజిల్లా కార్యదర్శి అల్లాడి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.. శనివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి అల్లాడి తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సన్నాహక

### జిల్లా కార్యదర్శి అల్లాడి తిరుపతిరెడ్డి

సమావేశంలో పలు అంశాలపై చర్చించి, ఎలక్షన్లో ఎలాంటి వ్యూహాలతో ముందుకు వెళ్లాలో చర్చించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో అమలుకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. మోడీ ప్రభుత్వంలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాడిపెల్లి రాజేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మైస రాము, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, నాయకులు పెదూరి రాజకుమార్, మల్లెపాక అనిల్, సోమేశ్వరరావు, వడ్లకొండ మణిదీప్, బానోత్ సంపత్, వినోద్, దేవేందర్, గిరిప్రసాద్, శ్యామ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం

### బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ ప్రతినిధి, జనవరి 03,తరంగాలు :సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం అనిబీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వరంగల్ నగరంలోని కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన వారి విగ్రహానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, మహిళా విద్యకు అంకితమై సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె చేపట్టిన విద్యా ఉద్యమమే నేటి సమానత్వ సమాజానికి పునాది అని తెలిపారు. మహిళల విద్య, స్వాతంత్ర్యం, సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారసావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని, ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ




పురోగతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ ఎల్లప్పుడూ మహిళా సాధికారతకు, విద్యా విస్తరణకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారువీరితోపాటు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, మండల అధ్యక్షులు బోరిగం నాగరాజు, తాళ్ల పెల్లి అర్జున్, విప్ప సుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు కోమాకుల నాగరాజు, ఇనుముల అజయ్, పూజారి అజయ్ గౌడ్, కోట సతీష్, మడిపల్లి నాగరాజు, బక్కి రంజిత్ తోట సురేష్, తమ్మిశెట్టి క్రాంతి, జన్ను సుబ్రహ్మణ్యం, కందకట్ల మల్లికార్జున్, బి కే రాజు, బీజేవైఎం తూర్పు నియోజకవర్గ కన్వీనర్ గోడిశాల కార్తీక్ గౌడ్, ఆదిత్య చిన్న, అఖిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

### ఎర్రబెల్లి దయాకర్ రావు, చల్లా ధర్మారెడ్డి..

పరకాల జనవరి 03 తరంగాలుపరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాలగడ్డపై గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పరకాల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారంహనుమకొండ లోని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ధర్మారెడ్డి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ చేసిన సేవలను ప్రజలకు గుర్తుచేయాలని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియచేయాలని సూచించారు. ఐక్యత, క్రమశిక్షణతో ముందుకు



సాగితే పరకాలలో ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయకు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చదువుల మాత సావిత్రిబాయి పూలే

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 03 తరంగాలు : అణగారిన వర్గాల మహిళల చదువు ప్రాధాన్యతను గుర్తించడమే కాకుండా వారి చదువు కోసం నిరంతర ప్రయత్నాలు సాగించిన చదువుల మాత సావిత్రిబాయి పూలే అని నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యలమందల సింగ్, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి లు కొనియాడారు. శనివారం వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి , జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర ,,జగదీష్ లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతుల వర్ధంతి ల కార్యక్రమాలు నిర్వహించుకుంటూ అప్పుడే వారిని స్మరించుకోవటం , వారి సేవలను కొనియాడటం మాత్రమే కాకుండా వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్



చేశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ , బహుజన జేఏసీ నగర అధ్యక్షుడు పగిళ్లపల్లి నాగేశ్వరరావు , ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు వీరన్న నాయక్ , మీడియా ఇంచార్జ్ శ్రీనివాస చారి , టీజేఏసీ కన్వీనర్ అర్జునరావు , రఘునాథపాలెం ఎల్ హెచ్ పి ఎస్ ఇంచార్జి నాగేందర్ నాయక్ , మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపకులు ఎస్.కె. నజీరుద్దిన్ ,టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె .సర్దార్, నగర నాయకుడు దేవుళ్ళ నాగేశ్వరరావు, వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె . షరీఫా బేగం , కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి కవిత , నాయకులు కృష్ణవేణి, లక్ష్మి ,విజయ సుభద్ర, నాగేంద్ర ,సరోజిని ,రమ్య శ్రీదేవి లతో పాటు సాంస్కృతిక రథసారధి పమ్మి రవి తదితరులు పాల్గొన్నారు




Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**